



ఆలయం ఎదుట జస్టిస్ వై.లక్ష్మణరావు కుటుంబం ● జస్టిస్ టీసీడీ శేఖర్ కుటుంబం

శ్రీవారిని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు



శ్రీవారి ఆలయం ఎదుట తమిళనాడు మంత్రి కీర్తన కుటుంబం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని మంగళవారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వై.లక్ష్మణరావు, జస్టిస్ టీసీడీ శేఖర్ దర్శించుకున్నారు. శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తులకు తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ● శ్రీవారిని తమిళనాడు మంత్రి కీర్తన మంగళవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న మంత్రికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు.

ఎస్‌పీసీహెచ్‌సీలో 28వ గుండెమార్పిడి శస్త్రచికిత్స



అవయవాన్ని వైద్యశాలలోకి తీసుకెళ్తున్న వైద్యులు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయం (ఎస్‌పీసీహెచ్‌సీ)లో గుండెమార్పిడి శస్త్రచికిత్సను మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఎన్టీఆర్ కృష్ణా జిల్లాకు చెందిన వ్యక్తి (37) కార్డియోమయోపతి సమస్యతో బాధపడుతూ ఇటీవల తిరుపతిలోని ఎస్‌పీసీహెచ్‌సీని ఆశ్రయించారు. ఇక్కడి వైద్యులు గుండెమార్పిడి అవసరమని గుర్తించి జీవన్‌ధాన్ ట్రస్టులో అతని పేరు నమోదు చేశారు. గుంటూరు యువకుడు (30) రోడ్డు ప్రమాదానికి గురై అక్కడి రమేష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ జీవన్మృతుడిగా మిగిలారు. వారి కుటుంబ సభ్యులు గుండెదానం చేయడానికి ముందుకు వచ్చారు. సమాచారం అందుకున్న ఎస్‌పీసీహెచ్‌సీ వైద్యులు గుంటూరు నుంచి గ్రీన్ ఛానల్ ద్వారా విజయవాడకు తరలించి ప్రత్యేక విమానంలో మంగళవారం ఉదయం ఇక్కడికి తీసుకొచ్చారు. అనంతరం వైద్యశాల సంచాలకుడు శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైద్య బృందం శస్త్రచికిత్స నిర్వహించి గుండెను బాధితుడికి విజయవంతంగా అమర్చారు. దీంతో గుండెమార్పిడి శస్త్రచికిత్సల సంఖ్య 28కి చేరింది. తితిదే ప్రాణదానం ట్రస్టు ద్వారా పూర్తి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించారు.



తిరుపతి రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

పారదర్శకంగా నామినేషన్ల ప్రక్రియ

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఎంపీటీసీ, జడ్పీటీసీల నామపత్రాల స్వీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుపతిలోని డీఆర్డీఏ కార్యాలయం, తిరుపతి రూరల్ ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాట్లను జడ్పీ సీఈవో శోభన్‌బాబుతో కలిసి పరిశీలించారు. అధికారుల సన్నద్ధత, రికార్డుల నిర్వహణ, నామినేషన్ల స్వీకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. అవకతవకలకు తావులేకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జడ్పీ డీప్యూటీ సీఈవో రమణ ప్రసాద్, డివిజనల్ డవలప్‌మెంట్ అధికారులు గంగాభవాని, సుస్మిత పాల్గొన్నారు.

మాధ్యమాలపై నిఘా నేత్రం..

☛ గ్రూపులపై నిశిత పరిశీలన ☛ హద్దు మీరితే చర్యలు తథ్యం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: చేతిలో సెల్ ఉందిగా.. ఏదైనా సమాచారాన్ని ఇష్టానుసారం పంపేస్తామంటే కాస్త జాగ్రత్త వహించాల్సిన పరిస్థితి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో వచ్చే మెసేజ్‌లపై ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీసులు దృష్టి పెట్టారు. మెసేజ్‌లు పంపేవారు.. గ్రూప్‌ల్లో అడ్మిన్‌గా వ్యవహరించే వారు కొంచెం జాగ్రత్తగా నడుచుకోవాల్సిందే. లేదంటే ఎవరో పంపే మెసేజ్‌లకు సంబంధం లేని వాళ్లు ఇబ్బందుల్లో పడే పరిస్థితి తప్పదు.

సంక్షిప్తంపై నిఘా..

సాంకేతికత ఎంతో విస్తరించింది. ఏదైనా సమాచారాన్ని పంచుకునేందుకు సామాజిక మాధ్యమాలు వేదికగా నిలుస్తున్నాయి. ఇలాంటి వేదికలు ఎన్నో పుట్టుకొచ్చాయి. ప్రధానంగా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు మెసేజ్‌లను పంపడం, రెచ్చగొట్టేలా మెసేజ్‌లను ఇతరులకు పంపడంపై పోలీసు నిఘా నేత్రం పరిశీలిస్తోంది. గ్రూపుల్లో వచ్చింది.. నేను ఇతరులకు పంపానంటే కుదరని పరిస్థితి. గ్రూపునకు బాధ్యత వహించే అడ్మిన్లు కూడా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంది. లేదంటే సంబంధం లేని వ్యవహారంతో చిక్కుల్లో పడే అవకాశాలు ఉన్నాయి. ఏవైనా సందేశాలను పంపేటప్పుడు ఒకటికి రెండు దఫాలు పరిశీలించుకుని పంపడం ఎంతో అవసరం.

జాగ్రత్త లేకుంటే కష్టమే..

సామాజిక మాధ్యమాల విషయంలో ఆయా గ్రూపు సభ్యులు అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. లేదంటే అనవసరంగా ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదంటూ పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. ఏది పడితే అది గ్రూపుల్లో పెట్టి వైరల్ చేయడం, తప్పుడు అంశాలను విస్తృతంగా ప్రచారం చేస్తే చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

వాళ్లు ఈ పార్టీకి.. వీళ్లు ఆ పార్టీకి

☛ పుర ఎన్నికల్లో విచిత్రం

నాయుడుపేట, న్యూస్‌టుడే: ఈ సారి పురపాలిక ఎన్నికల్లో విచిత్రమైన రాజకీయ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దీంతో ఓటర్లు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం తెదేపా ఛైర్‌పర్సన్‌గా బరిలోకి దిగిన షాకీరా భర్త రఫీ గతంలో వైకాపా పట్టణ అధ్యక్షుడి గాను, ఆపార్టీ నుంచి పురపాలిక వైస్ ఛైర్మన్‌గా పదవులు నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు వైకాపాతో విబేధించి తెదేపాలో చేరి పట్టణ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వీరి సతీమణి షాకీరా తెదేపా ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. వైకాపా అభ్యర్థినిగా బరిలోకి దిగిన తంబిరెడ్డి రాజేశ్వరమ్మ భర్త తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి గతంలో తెలుగు దేశం పార్టీలో సీనియర్ నేతగా పని చేశారు. గతంలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెదేపా ఎమ్మెల్యేలను గెలిపించడంలో కీలక పాత్ర వహించారు. దీంతో వీరు తెదేపా నాయకత్వంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2019 ఎన్నికల తరువాత తెదేపాను వీడి వైకాపాలో చేరడంతో ఆపార్టీ వీరికి ఏఎంసీ ఛైర్మన్ పదవి కట్టబెట్టింది. ప్రస్తుతం వీరి సతీమణి రాజేశ్వరమ్మ వైకాపా ఛైర్‌పర్సన్ అభ్యర్థినిగా బరిలో నిలిచారు. గతంలో ప్రధాన పార్టీల్లో కీలక పాత్ర వహించిన వీరు ప్రస్తుత పుర ఎన్నికల్లో ఇరువురు పార్టీలు మారిన వ్యక్తులు కావడంతో పుర రాజకీయం విలక్షణంగా మారింది.



తెదేపా ఛైర్‌పర్సన్ అభ్యర్థి షాకీరా దంపతులు



వైకాపా అభ్యర్థిని రాజేశ్వరమ్మ దంపతులు

ఘనంగా మలయప్పస్వామి పార్వేట ఉత్సవం



పంచాయుధాలతో శ్రీ మలయప్పస్వామి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల ముగిసిన మరుసటి రోజు నిర్వహించే సంప్రదాయ పార్వేట ఉత్సవం బుధవారం ఘనంగా జరిగింది. సాధారణంగా మకర సంక్రాంతి మరుసటిరోజైన కనుమ పండగనాడు నిర్వహించే ఈ ఉత్సవాన్ని, అధికమాసం కారణంగా నవరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం కూడా నిర్వహించడం ఆనవాయితీ. తిరుమలలో ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తుండడంతో శ్రీవారికి ప్రాతఃకాల ఆరాధన పూర్తైన అనంతరం శ్రీ మలయప్పస్వామివారిని తిరుచ్చిపై ఊరేగింపుగా వైభోత్సవ మండపానికి తీసుకువచ్చారు. అక్కడ స్వామివారికి ఆరాధన, నివేదన, హారతి సమర్పించిన అనంతరం ఉభయదారులు, తాళ్లపాక వారు, మఠం వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం మర్యాదలు నిర్వహించారు.

దుష్టశిక్షణ- శిష్టరక్షణకు ప్రతీక

పార్వేట ఉత్సవంలో భాగంగా శ్రీ మలయప్ప స్వామివారి తరపున అర్చకులు ఈటె సంధించి కొంతదూరం ముందుకు వెళ్లి తిరిగి వెనక్కు వచ్చారు. ఈ ప్రక్రియను మూడుసార్లు నిర్వహించారు. దుష్టశక్తులను శిక్షించి, భక్తులను రక్షించడమే ఈ పార్వేట ఉత్సవంలోని అంతరార్థం. అనంతరం శ్రీ మలయప్పస్వామివారు మహద్వారానికి చేరుకుని, హథీరాంజీ మఠానికి చెందిన బెత్తాన్ని స్వీకరించి ఆలయ సన్నిధికి వేంచేయడంతో ఉత్సవం ముగిసింది. ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదారు హిమంతగిరి, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజారావు పాల్గొన్నారు.



వేటకు బయలుదేరిన శ్రీ మలయప్పస్వామి ముందు ఈటెతో ఆలయ ప్రధానార్చకులు, చిత్రంలో ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదారు హిమంతగిరి, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజారావు తదితరులు

తిన్న ఆకులు కడిగి.. అవే మళ్లీ వినియోగిస్తూ

☛ తిరుమల హెచ్‌టీ కాంప్లెక్స్‌లో దారుణం





ప్లేట్లలోని అరిటాకులను కడిగే వినియోగానికి పక్కన పెడుతున్న సిబ్బంది

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని రాంభగీచా బస్టాండ్ సమీపంలోని హెచ్‌టీ షాపింగ్ కాంప్లెక్స్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లోని ఓ దుకాణం సిబ్బంది భక్తుల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు. కాంప్లెక్స్‌కు చివరగా ఉన్న ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో భక్తులు ఓసారి తిన్న అరిటాకులను కడిగి.. మళ్లీ వినియోగిస్తున్న వీడియో వైరల్‌గా మారింది. సాధారణంగా ఓసారి వినియోగించిన ఆకులను చెత్తబుట్టలో పడేస్తారు. ఇక్కడ అలా కాకుండా పారిశుద్ధ్య సిబ్బంది ప్లేట్లలోని ఆకులను జాగ్రత్తగా కడుగుతుండగా.. ఓ భక్తుడు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశాడు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్‌గా మారింది. ఈ విషయంపై తితిదే ఆరోగ్య విభాగం అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో నియమితులైన పీవో, ఏపీవో, ఓపీవోలు ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్ బుధవారం కోరారు. ప్రస్తుతం నగరపాలిక, మున్సిపాలిటీల కార్యాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అర్హులైన సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.



తిరుపతిలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకుడు వరప్రసాద్

సాధారణ పరిశీలకుడి తనిఖీ

తిరుపతి (కలెక్టరేట్), నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకుడు, ఐఏఎస్ అధికారి వరప్రసాద్ బుధవారం జిల్లాలోని పలు కేంద్రాలను తనిఖీ చేశారు. తిరుపతి డీఆర్‌డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జడ్పీటీసీ నామపత్రాల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం తిరుపతి రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీల నామినేషన్ల స్వీకరణ తీరును సమీక్షించారు. రేణిగుంట, రామచంద్రాపురం, వడమాలపేట, పుత్తూరు, నారాయణవనం, చంద్రగిరి మండలాల్లోనూ ఆయన పర్యటించారు. పుత్తూరు మున్సిపల్ కార్యాలయాన్ని సైతం సందర్శించారు. లైజన్ అధికారి ఎం. జనార్ధనరెడ్డి పాల్గొన్నారు.



విల్లును సంధించి వదులుతున్న ఆలయ ప్రధాన అర్చకులు

ఘనంగా పార్వేట ఉత్సవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీదేవీ నవరాత్రి వార్షికోత్సవాల్లో విజయదశమిని పురస్కరించుకుని పార్వేట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాత్రి శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత సోమస్కందమూర్తి ఉత్సవమూర్తులను చప్పరాలపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. వర్షం కారణంగా చతుర్మాడ వీధుల్లో ఊరేగించి ఆలయంలోని బాలజ్ఞానాంబిక మండపం వద్దకు తీసుకువచ్చి పూజలు జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్ విల్లును సంధించి బాణాలు వదలాక ఉత్సవమూర్తులకు ధూపదీప నివేదనలు సమర్పించారు. ఆలయ ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం, తనిఖీ అధికారి వెంకటస్వామి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఫంక్షన్ పేరుతో బౌన్సర్ల రంగప్రవేశం..!

☛ రౌడీమూకల కేసుపై దేశవ్యాప్త చర్చ ☛ కస్టడీకి తీసుకోనున్న పోలీసులు

రాయచోటి పురపాలక ఎన్నికల నామినేషన్ సమయంలో జరిగిన ఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.. కిరాయి మూకలు, పంజాబ్ నుంచి వచ్చిన బౌన్సర్ల వ్యవహారాన్ని ఎస్ఈసీ(రాష్ట్ర ఎన్నికల సంఘం) న్యాయమూర్తులు సుప్రీంకోర్టుకు నివేదించడంతో ఈ కేసు మరోసారి తెరపైకొచ్చింది.. పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డి అనుచరులు తెదేపా కార్యకర్తలపైకి కారుతో దూసుకెళ్లి గాయాలపాల్జేసిన అంశమూ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. **- న్యూస్‌టుడే, రాయచోటి**

లోతైన విచారణ..

గత ఆదివారం మదనపల్లె రోడ్డులోని ఓ లాడ్జిలో మకాం వేసిన అంతర్రాష్ట్ర బౌన్సర్లు, ఇతర జిల్లాలకు చెందిన రౌడీమూకలు పట్టుబడటంతో వారిని 24 గంటల్లోనే పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. ఆపై సోమవారం.. వారికి న్యాయమూర్తి ఈ నెల 30 వరకు రిమాండ్ విధించడంతో కడప సెంట్రల్ జైల్‌కు తరలించారు. ఈ కేసు వ్యవహారంపై పోలీసు అధికారులు దర్యాప్తు మరింత ముమ్మరం చేశారు. కోర్టు అనుమతితో వారిని విచారణ నిమిత్తం పోలీసు కస్టడీకి తీసుకునే అవకాశం ఉంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈలోగా మున్సిపల్ ఎన్నికలపై ఫిర్యాదులను పరిశీలించి నివేదించాలనే సుప్రీంకోర్టు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఘటనలు మరోసారి తెరపైకి వచ్చాయి.

అవసరాన్ని బూచిగా చూపారు..?

మారణాయుధాలు కలిగిన అంతర్రాష్ట్ర బౌన్సర్లను రాయచోటికి తీసుకొచ్చిన వ్యవహారంపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన సమయంలో జరిగిన విచారణలో బౌన్సర్లు ఎక్కడ నుంచి వచ్చారు.? వారికి వైకాపా నాయకులు ఏ కార్యక్రమం..? లేదా సెక్యూరిటీ అవసరాలను బూచిగా చూపారనే విషయాలు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. ఓ ఫంక్షన్ ఉందని చెప్పి తమను పిలిపించారనే విషయాన్ని వారిలో కొందరు పోలీసులకు చెప్పారనే విషయం బయటకు పొక్కింది. శుభకార్యానికే తెచ్చిఉంటే వారికి పెద్ద మొత్తంలో ఎందుకు నగదు ఇవ్వాల్సి వచ్చిందనే అనుమానాలు పోలీసులను తొలుస్తున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా శుభకార్యాల్లో వ్యక్తిగత సెక్యూరిటీకి ఆయుధాలు, బుల్లెట్లు కలిగిన వ్యక్తులను ఎలా నియమిస్తారనే విషయం చర్చనీయాంశమైంది. అసలు శుభకార్యానికి ఆయుధాలు ఎందుకనేది వారిని కిరాయికి తెచ్చిన వైకాపా నేతే వెల్లడించాల్సి ఉంది. ఎన్నికల వేళ పంజాబ్‌లోని పఠాన్‌కోట్ నుంచి ఖరీదైన విమాన ఛార్జీలు భరించి ఆగమేఘాల మీద తీసుకురావడం వెనుక దాగిఉన్న కుట్ర ఏంటనేది పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. రాయచోటి ప్రాంతంలో గతంలో ఎన్నడూ ఇలాంటి ఘటనలు జరగలేదు. ఒక్కసారిగా ఆయుధాలతో అంతర్రాష్ట్ర బౌన్సర్లు, రౌడీ మూకలు పట్టుబడటంతో ఈ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. శేఖర్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 99899 33474
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్కరూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్ క్రెడిటార్ **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)** వారికి **ఋణగ్రహీత: శ్రీ బి. తిలక్ కుమార్,** తండ్రి : పి. బలరామన్, **చిరునామా-1:** డి.నెం.145, శెట్టిపల్లి, బజనగుడి టెంపుల్ దగ్గర, తిరుపతి, తిరుపతి అర్బన్, తిరుపతి జిల్లా - 517501. **చిరునామా-2:** డి.నెం.15-674/1, పాంచాళి నగర్, రేణిగుంట ((గ్రామం & పంచాయితీ & మండలం), తిరుపతి జిల్లా - 517520. వారు **డిమాండ్ నోటీసు తేది.22-04-2025** ప్రకారం **తేది.22-04-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.38,23,925/-** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఇరవై మూడు వేల తొమ్మిది వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.23.04.2025** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఏలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై తేది.26-11-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించబడినది.

షెడ్యూలు ఆస్తి వివరములు

చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, తిరుపతి, రేణిగుంట సబ్ డిస్ట్రిక్ట్, తిరుపతి అర్బన్ మండలం, నెం.8రు మంగళం గ్రూపుకు చేరిన నెం.23రు శెట్టిపల్లి గ్రామ లెక్క దాఖలా పట్టా నెం.91రు యిందుకు సరియగు కొత్త సర్వే నెం.467/8, 467/9ర్లులో పూరా విస్తీర్ణం ఎ.0.54 సెంట్లు పైకి ఎ.0.27 సెంట్లు గల భూమిలో వేసియుండు ప్లాట్లులో విక్రయ ప్లాటు నెం.1పార్సు.రు గల జాగాకు **హద్దులు మరియు కొలతలు: తూర్పు :** 15 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర :** కె. సుబ్రమణ్యం గారి జాగా, **ఉత్తరం :** ప్లాటు నెం.1పార్సు,రు గల జాగా, **దక్షిణం :** రాజా వీధి. **యీ హద్దుల మధ్యన తూర్పు - పడమర :** అ.46.5లకు మీ.14.182 ర్లు, **ఉత్తరం - దక్షిణం :** అ.20లకు మీ.6.100 ర్లు.

విస్తీర్ణం 930 చ.అ.లు లేదా 103.33 చ.గ.లు ఖాళీ స్థలం, దీనిలో నిర్మించిన ఇల్లు క్రింది అంతస్తు నందు 833 చ.అ.ల విస్తీర్ణం మరియు రెండవ అంతస్తు నందు 833 చ.అ.లు విస్తీర్ణంతో, ఇంటి డి.నెం.1-404/1తో కలదు.

ఈ ఆస్తి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.7652/2014, రేణిగుంట జాయింట్ ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ బి. తిలక్ కుమార్, తండ్రి : లేటు పి. బలరామన్ గారికి చెందినది.

రిజర్వు ధర : రూ.36,81,000/- **ధరావత్తు : రూ.3,68,100/-** **బిడ్ పెంపుదల : రూ.10,000/-**

ఇ-వేలం తేదీ : 26-11-2026, సమయం : ఉ॥ 11.00 గంగాల నుండి సా॥ 04.00 గంగాల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:22-10-2026 నుండి 25-11-2026 వరకు ఉ॥10.00 గంగాల నుండి సా॥ 04.00 గంగాల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో పేర్కొనుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయంది, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీస్ ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.
2) **ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐదిల్ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు స్టేటటరీ/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంటులో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించబడినది.

తేది: 15-10-2026, ప్రదేశం: విజయవాడ **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఐదో అంతస్తు నుంచి పడి కార్మికుడి దుర్మరణం

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని కాపువీధిలో నిర్మాణంలోని అపార్ట్‌మెంట్‌పై నుంచి పడి కార్మికుడు జయంపు రాము(32) మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మృతుడు ప్రకాశం జిల్లా కనిగిరి సమీపంలో కాశింపేట కాలనీకి చెందిన జయంపు రాముగా గుర్తించారు. పనుల నిమిత్తం నెల రోజుల క్రితం సూళ్లూరుపేటకు వచ్చాడు. కాపువీధిలోని అపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి భోజనాల అనంతరం భవనంపై నిద్రపోతున్న సమయంలో చుట్టూ పిట్టగోడ లేక పోవడంతో ప్రమాదవశాత్తు పైనుంచి పడి అక్కడి కక్కడే మరణించాడు. మేనత్త నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆర్టీసీ అద్దె బస్సు చోరీ.. కేసు నమోదు

తిరుపతి (నేరవార్తలు), న్యూస్‌టుడే: తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో పార్కింగ్ చేసిన అద్దె బస్సు చోరీకి గురైంది. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు బుధవారం తెలిపారు. నగరానికే చెందిన ఎన్.వెంకటేశ్వరరావు ఆర్టీసీలో అద్దె బస్సును నడుపుతున్నారు.ఆ బస్సు తిరుపతి - విజయవాడ సర్వీసుగా నడుస్తోంది. ఈనెల 20వ తేదీన రాత్రి విజయవాడ నుంచి వచ్చిన తర్వాత బస్సును డ్రైవర్ బస్టాండు ప్రాంగణంలో పార్కింగ్ చేసి ఇంటికి వెళ్లిపోయాడు. మరుసటి రోజు తెల్లవారుజామున 3 గంటలకు బస్టాండ్‌కు వచ్చి చూడగా బస్సు కనిపించలేదు. డ్రైవర్ ఈ విషయాన్ని యజమానికి తెలిపారు. ఆయన అక్కడికి చేరుకొని పరిశీలించారు. విషయాన్ని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి సూచనలతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.46 లక్షల విలువైన బస్సు చోరీపై కేసు నమోదు చేసి దర్యాప్త